

3

## గ్రామపంచాయతీ కార్మికుల రాస్తారోకో


keratam.in

# కెరటం న్యూస్

(సామాన్యుడి ఆయుధం)

www.digital.keratam.in

మంగళవారం, 08 ఆగష్టు 2023




# అత్యుత్సహం ప్రదర్శిస్తున్న ప్రధానోపాధ్యాయులు

- తొలగించిన మహిళా కార్మికులను విధుల్లోకి తీసుకోవాలి
- మిడ్డేమీల్స్ వర్కర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి విజయలక్ష్మి

శామ్, ఆగష్టు07(కెరటం ప్రతినిధి)

న్యామైన సమస్యల పరిష్కారంకోసం పది రోజులు సమ్మె చేస్తే విధుల నుంచి తొలగించి పాఠశాలల ప్రధానోపాధ్యాయులు అత్యుత్సహం ప్రదర్శిస్తున్నారని జిల్లా ప్రధాన కార్యదర్శి సత్తెనపల్లి విజయలక్ష్మి ప్రశ్నించారు. తొలగించిన కార్మికులను విదుల్లోకి తీసుకోవాలని కోరుతూ సోమవారం మిడ్డే మీల్స్ జిల్లా సూపరింటెండెంట్, డీఈవో, ఎంఈవోలకు వినతిపత్రాలు అందించారు. ఈ సందర్భంగా విజయలక్ష్మి మాట్లాడుతూ చుంచుపల్లి మండల పరిధిలోని పెనుబల్లి యుపిఎస్ పాఠశాలలో పాండ్ల రోశమ్మ, చాకిరీ సాంబ అనే ఇద్దరు మహిళలు మద్యాహ్న భోజన కార్మికులుగా పనిచేస్తున్నారని, ఈ పథకం ప్రారంభం నుంచి



సుమారు 22 సంవత్సరాలుగా ఎలాంటి రిమార్కు లేకుండా పనిచేస్తున్నారన్నారు. మద్యాహ్న భోజన కార్మికులకు గౌరవ వేతనం రూ.3 వేలు చెల్లిస్తానని, ఇతర సమస్యలు పరిష్కరిస్తానని రాష్ట్ర ముఖ్యమంత్రి హామీ ఇచ్చిన హామీ అమలులో జాప్యం జరగడంతో రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మెకు పూనుకున్నామన్నారు. అన్ని పాఠశాలల కార్మికులతో పాటు పెనుబల్లి యుపీఎస్ పాఠశాల మిడ్డేమీల్స్ కార్మికులు సమ్మెలో పాల్గొన్నారన్నారు. పాఠశాల భాద్యులుగా ఉన్న ప్రధానోపాధ్యాయురాలు సమ్మెలో పాల్గొన్నారనే సాకుతో విధుల నుంచి తొలగించి కొత్తవారిని నియమించారని, ఇది దుర్మార్గమైన చర్య అని అన్నారు. జిల్లా ఉన్నతాధికారులు కార్మికులకు జరిగిన అన్యాయంపై స్పందించి తిరిగి విధుల్లోకి తీసుకునేలా చొరవ తీసుకోవాలని, విధుల నుంచి తొలగించి ఇబ్బందులకు గురిచేస్తున్న ప్రధానోపాధ్యాయురాలిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఇప్పటికి రేగళ్ల వంటకార్మికులకు జరిగిన అన్యాయంపై పోరాడుతున్నామని, తాజాగా పెనుబల్లి పాఠశాల విషయం తమదృష్టికి వచ్చిందని అన్నారు. వినతిపత్రం సమర్పించిన వారిలో బాదితులు పాండ్ల రోశమ్మ, చాకిరీ సాంబ తదితరులు పాల్గొన్నారు.





### గద్దర్ మరణం

## తీరని లోటు

- తెలంగాణ రాష్ట్ర సాధనకు విశేష కృషి
- తన ఆటపాటలతో యువతను చైతన్యవంతులను చేసిన గాయకుడు
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ
- ప్రముఖ గాయకుడు గద్దర్ చిత్ర పటంకి పూలమాల వేసి ఘనంగా నివాళులు

2



3

### హ్యుమన్ రైట్స్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా

## శకుంతల చల్లా

- నియామక పత్రం అందజేసిన జాతీయ అధ్యక్షురాలు అల్లం రమ
- అభినందనలు తెలియజేసిన రాష్ట్ర కమిటీ సభ్యులు, పలువురి ప్రముఖులు

### పీడిత ప్రజల పక్షాన గొంతుక వినిపించిన

## గొప్ప గాయకుడు గద్దర్

- సమసమాజ స్థాపనకు అహర్నిశలు కృషి
- తెలంగాణ రాష్ట్రానికి అందించిన సేవలు చారిత్రాత్మకం
- గద్దర్ పాట ఈ భువిలో నిరంతరం మారుమ్రోగుతూనే ఉంటుంది
- జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు గొల్లపల్లి దయానందరావు
- భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల

2



# గద్దర్ మరణం తీరని లోటు

- తెలంగాణ రాష్ట్ర సాధనకు విశేష కృషి
- తన ఆటపాటలతో యువతను చైతన్యవంతులను చేసిన గాయకుడు
- టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ
- ప్రముఖ గాయకుడు గద్దర్ చిత్ర పటంకి పూలమాల వేసి ఘనంగా నివాళులు



**శామ్, ఆగష్టు07(కెరటం ప్రతినిధి)**

ప్రజాయుద్ధ నౌక, తెలంగాణ ఉద్యమకారుడు, ప్రముఖ గాయకుడు గద్దర్ మరణం తీరని లోటు అని, తెలంగాణ రాష్ట్ర సాధనకు గద్దర్ విశేష కృషి చేశారని, తన ఆటపాటలతో యువతను చైతన్యవంతులను చేసిన గొప్ప గాయకుడని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ అన్నారు. కొత్తగూడెం నియోజకవర్గం స్థానిక బస్టాండ్ సెంటర్ రైటర్ బస్తిలో గల జిల్లా కాంగ్రెస్ కార్యాలయంలో టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ ఆధ్వర్యంలో ప్రముఖ గాయకుడు గద్దర్ చిత్ర పటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కృష్ణ మాట్లాడుతూ గద్దర్ మరణం తెలంగాణ రాష్టానికి తీరని లోటు అని, తెలంగాణ ఉద్యమంలో గద్దర్ పాత్ర చాలా కీలకం అనేక పాటలు పాడి తెలంగాణ రాష్ట్ర సాధనకు కృషి చేశాడన్నారు. తెలంగాణ ఉద్యమంలో తన పాటా పొడుస్తున్న పొద్దు మీద నడుస్తున్న గానం మా పోరు తెలంగాణా మా అనే పాటా యువతకు చైతన్యవంతం చేసిందన్నారు. పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై ప్రజా సమస్యలపై జరిగే ఉద్యమాలకు గద్దర్ స్వరం ఆయుధంగా మారేదన్నారు. అలాంటి గొంతుక ముగ బోవడం ఉద్యమాలకు తీరని లోటుగా ఎడవల్లి కృష్ణ తెలిపారు. తెలంగాణ రాష్ట్రం కోసం తాను ఎంత పాటు పడ్డాడో రాష్ట్రం ఏర్పడ్డాక పాలను చూసి చాలా దిగ్భ్రాంతికి గురి అయ్యాడని, గద్దర్ ఆత్మకి శాంతి చేకూరాలని వారి కుటుంబ సభ్యులకు కాంగ్రెస్ పార్టీ తరుపున ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని టిపిసిసి జనరల్ సెక్రెటరీ ఎడవల్లి కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య, చుంచుపల్లి మండల అధ్యక్షులు ఆంతోటి పాల్, బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు పల్లపు వెంకటేశ్వర్లు, కొత్తగూడెం పట్టణ యస్సీ సెల్ అధ్యక్షులు కళ్లేపల్లి రాజు, చుంచుపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు శనగ లక్ష్మణ్, పాల్వంచ బీసీ సెల్ పట్టణ అధ్యక్షులు చారి, కాంగ్రెస్ నాయకులు పాంచాల నాగభూషణం, వెలెటి వెంకటేశ్వర్లు,రామ్ నాయక్,ఫైజుద్ధిన్, తదితరులు పాల్గొన్నారు.

## సుప్రీంకోర్టు తీర్పు హర్షణీయం

**పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల రంగారావు**



**శామ్, ఆగష్టు07(కెరటం ప్రతినిధి)**

ప్రధాని నరేంద్రమోడీ ఇంటిపేరుపై అనుచిత వ్యాఖ్యలు చేశారని ఏఐసీసీ నాయకులు రాహుల్ గాంధీపై బీజేపీ ప్రభుత్వం పరువునష్టందావా కేసులో మార్చి 23న సూరత్ జిల్లా న్యాయస్థానం విధించిన రెండేళ్ల జైలుశిక్ష అనంతరం, 24న లోక్ సభలో రాహుల్ గాంధీపై చేపట్టిన అనర్హత వేటుపై నాటి నుంచి న్యాయపోరాటం చేస్తుండగా, భారతదేశం లోని అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు స్టే విధించడంపై పాల్వంచ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు నూకల రంగారావు హర్షం వ్యక్తం చేశారు. ఈ మేరకు సోమవారం ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... సుప్రీంకోర్టు వెల్లడించిన తీర్పుతో లోక్ సభలో రాహుల్ గాంధీ సభ్యత్వం పునరుద్ధరణకు మార్గం సుమగం అవడం వల్ల యావత్ దేశంలోని కాంగ్రెస్ పార్టీ శ్రేణుల్లో నూతనోత్సాహం వెల్లివిరిసిం దన్నారు. భారత్ జోడో యాత్రతో కన్యాకుమారి నుంచి కాశ్మీర్ వరకు నడిచి ప్రతి ఒక్కరి సమస్యలు తెలుసుకున్న రాహుల్ గాంధి లోక్‌సభలో ప్రశ్నిస్తాడన్న భయంతోనే రాహుల్‌పై కుట్రతో బీజేపి ప్రభుత్వం కుట్ర పన్ని లోక్‌సభ సభ్యత్వాన్ని రద్దు చేసిందని విమర్శించారు. ప్రజల ఆమోదంతో గెలిచిన రాహుల్‌కు సుప్రీంకోర్టు తీర్పు బాసటగా నిలిచిందని, ఇది శు భపరిణామమన్నారు. కేంద్రంలో, రాష్ట్రంలో రాబోవు ఎన్నికల్లో అధికారంలో వచ్చేంది కాంగ్రెస్ పార్టీనేనని, ప్రధాని మోడీ, సీఎం కేసీఆర్ పాలనకు చరమగీతం పాడే రోజులు దగ్గరలోనే ఉన్నాయని అన్నారు. ప్రజలకు సంక్షేమ పాలన అందాలంటే కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమని, బడుగు బలహీన వర్గాల పక్షాన నిలిచే పార్టీ ఒక్క కాంగ్రెస్ పార్టీ అన్నారు.

## పీడిత ప్రజల పక్షాన గొంతుక వినిపించిన

# గొప్ప గాయకుడు గద్దర్



- సమసమాజ స్థాపనకు అహర్నిశలు కృషి
- తెలంగాణ రాష్ట్రానికి అందించిన సేవలు చారిత్రాత్మకం
- గద్దర్ పాట ఈ భువిలో నిరంతరం మారుమ్రోగుతూనే ఉంటుంది
- జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు గొల్లపల్లి దయానందరావు
- ప్రజాయుద్ధనౌక గద్దర్ సేవలు అజరామరం
- భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్
- బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా కొవ్వొత్తులతో కన్నీటి నివాళులు



**శామ్, ఆగష్టు07(కెరటం ప్రతినిధి)**

పీడిత ప్రజల పక్షాన గొంతుక వినిపించిన గొప్ప గాయకుడు గద్దర్ అని, సమసమాజ స్థాపనకు అహర్నిశలు కృషి చేశారని, తెలంగాణ రాష్ట్రానికి అందించిన సేవలు చారిత్రాత్మకమని, గద్దర్ పాట ఈ భువిలో నిరంతరం మారుమ్రోగుతూనే ఉంటుందని, జాతీయ ట్రేడ్ యూనియన్ నాయకులు గొల్లపల్లి దయానందరావు, కవి, సినీ, గీత రచయిత, గాయకులు, సమాజసేవకులు, గిన్నిస్ బుక్ ఆఫ్ వరల్డ్ రికార్డ్ హోల్డర్, భారతరత్న అంబేద్కర్ సంక్షేమ సంఘం రాష్ట్ర వ్యవస్థాపక అధ్యక్షులు ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్ అన్నారు. పీడిత తాడిత ప్రజల ఆర్తనాదం విప్లవ గాయకుడు తెలంగాణ క్రియాశీలక ఉద్యమకారుడు ప్రజా యుద్ధనౌక స్వర్గీయ గద్దర్ అన్న త్యాగాలతో అందించిన సేవలు చారిత్రాత్మకమని తెలిపారు. ప్రజా గాయకుడు స్వర్గీయ గద్దర్ అకాల మరణానికి తీవ్ర దిగ్భ్రాంతికి గురైన దళిత సంఘాలు ప్రజా సంఘాలు స్థానిక అంబేద్కర్ సెంటర్( పోస్ట్ ఆఫీస్ సెంటర్) వద్దగల బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం వద్ద ఘనంగా కొవ్వొత్తులతో కన్నీటి నివాళులు అర్పించారు. ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నినాదాలు చేసినారు. గద్దర్ అమర్ రహే! సాధిద్దాం సాధిద్దాం గద్దర్ అన్న ఆశయాలను సాధిద్దాం!! అనే నినాదాలతో ఆ ప్రాంగణమంతా మారు మ్రోగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... పీడిత తాడిత ప్రజల బడుగు బలహీన వర్గాల పేద వర్గాల అన్నార్తుల అభాగ్యుల ఆకలి తీర్చే ఆప్తనాధమై వాళ్ళ కష్టసుఖాలను వాళ్ళ బాధలను తన గొంతులో మేలవించి హృద్యంగా ఆలపించి వాళ్లలో ఆత్మవిశ్వాసాన్ని కలిగించి ఆశాజ్యోతిగా నిలిచి భారతరత్న బాబాసాహెబ్ అంబేద్కర్ అసలు సిసలైన వారసుడిగా జననాట్యమండలి స్థాపించి సామాజిక చైతన్యం కోసం సమసమాజ స్థాపన కోసం అహర్నిశలు కృషిచేసి ప్రత్యేక తెలంగాణ ఉద్యమంలో కూడా పాటలు రాసి స్వయంగా పాడి ప్రజలను ఆలోచింపజేసి ఉద్యమానికి ఊపిరి పోసి ప్రజాయుద్ధనౌకగా పేరుపొందిన విప్లవ కళాకారుడు, ప్రజాగాయకుడు గద్దర్ తెలంగాణ రాష్ట్రానికి అందించిన సేవలు చారిత్రాత్మకమని, ఆయన దివికేగిన ఆయన పాట మాత్రం ఈ భువిలో నిరంతరం మారుమ్రోగుతూనే ఉంటుందని, అట్టి గొప్ప త్యాగధనుడు తమకు ఎంతో సన్నిహితులు కావడం తమ అదృష్టమని, ఎంతో గర్వకారణమని తెలిపారు. త్వరలో భావ సారూప్యత గల వారందరితో కలిసి ఒక గొప్ప సంతాప సభను నిర్వహించనున్నామని, అంతేగాక స్వర్గీయ గద్దర్ అన్న స్మారక మండలి స్థాపించి వారి ఆశయాల సాధన కోసం కృషి చేస్తామని ప్రతిన బూనారు. పాల్గొన్న వక్తలు అందరూ స్వర్గీయ గద్దర్ అన్న సేవలను కొనియాడారు. ఈ కొవ్వొత్తులతో నివాళి కార్యక్రమంలో గొల్లపల్లి దయానందరావు, ఆచార్య డాక్టర్ మద్దెల శివకుమార్‌లతోపాటు దళిత సంఘాల నాయకులు రిటైర్డ్ జీఎం అందెల ఆనందరావు, సింగరేణి ఎస్సీ ఎస్టీ అసోసియేషన్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీ అంతోటి నాగేశ్వరరావు, న్యాయవాదుల సంఘం అధ్యక్షులు రమేష్ కుమార్ మక్కడ్, సబ్బారావు, మధుసూదన్, చిన్ని, దిశా కమిటీ సభ్యులు గిడ్ల పరంజ్యోతిరావు, కుసపాటి శ్రీనివాస్, చంద్రగిరి గోపీచందర్, మంద హనుమంతు, అంతోటి పాల్, తాంద్ర వెంకటేశ్వర్లు, బొమ్మెర శ్రీనివాస్, అభ్యుదయ న్యాయవాదులు రాజమల్లు, మారపాక రమేష్, గుండా రమేష్, బొంకూరి పరమేష్, లావుడియా సత్యనారాయణ, రమేష్ నాయక్, మంద వెంకన్న, మద్దెల సుధీర్, రామ్మూర్తి, బిక్కులాల్, సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# హ్యూమన్ రైట్స్ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా శకుంతల

- నియామక పత్రం అందజేసిన జాతీయ అధ్యక్షురాలు అల్లం రమ
- అభినందనలు తెలియజేసిన రాష్ట్ర కమిటీ సభ్యులు, పలువురి ప్రముఖులు




**శామ్, ఆగష్టు05(కెరటం ప్రతినిధి)**

హ్యూమెన్ రైట్ ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ కమిటీ తెలంగాణ రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పట్టణానికి చెందిన బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు, ప్రముఖ సంఘసేవకురాలు, అభ్యుదయవాది చల్లా శకుంతలను నియమించారు. హ్యూమెన్ రైట్ ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షురాలు అల్లం రమ, వెంకటేశ్వర్లు



ఆదేశాల మేరకు, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాధవి లత ఆధ్వర్యంలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని కొత్తగూడెం పట్టణంలో హ్యూమన్ రైట్స్ ఆఫీసులో సోమవారం ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేశారు. దీనిలో భాగంగా రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా శకుంతలను నియమిస్తూ నియామక పత్రాన్ని హ్యూమెన్ రైట్ ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షురాలు అల్లం రమ అందజేశారు. రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా ఎన్నికైన శకుంతలకు హ్యూమెన్ రైట్ ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షురాలు అల్లం రమ, వెంకటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాధవి లత తదితరులు అభినందనలు తెలియజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా నూతనంగా ఎన్నికైన రాష్ట్ర జనరల్ సెక్రెటరీ చల్లా శకుంతల మాట్లాడుతూ.. తనపై నమ్మకంతో అప్పగించిన బాధ్యతలను జాతీయ, రాష్ట్ర అధ్యక్షుల మేరకు తూ.చ తప్పకుండా పాటిస్తూ.. నమ్మకాన్ని నిలబెట్టుకుంటానని తెలిపారు. రాష్ట్ర జనరల్ సెక్రెటరీగా తనను నియమించడం పట్ల హ్యూమెన్ రైట్ ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ కమిటీ జాతీయ అధ్యక్షురాలు అల్లం రమ, వెంకటేశ్వరరావు, తెలంగాణ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు మాధవి లత, రాష్ట్ర కమిటీ సభ్యులకు, జాతీయ కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రంలో మానవ హక్కుల పరిరక్షణకు తమ వంతు శక్తి వంఛన లేకుండా కృషి చేస్తానని పేర్కొన్నారు. హ్యూమెన్ రైట్ ప్రజాహిత మానవ హక్కుల పరిరక్షణ కమిటీ తరపున మానవులకు ఉండే హక్కులపై రాష్ట్ర వ్యాప్తంగా అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేసి ప్రజలకు తెలియజేస్తామని తెలియజేశారు.






## గద్దర్ మృతికి సంతాపంగా విధులకు గైర్హాజరైన న్యాయవాదులు

**శామ్, ఆగష్టు07(కెరటం ప్రతినిధి)**

ప్రజా వాగ్గేయకారుడు, విప్లవకారుడు అయిన గద్దర్ (గుమ్మడి విఠల్) మృతికి సంతాపం సూచకంగా కొత్తగూడెం జిల్లా కోర్టు ప్రాంగణంలోని న్యాయస్థానాల్లో న్యాయవాదులు విధులకు గైర్హాజరయ్యారు. బార్ అసోసియేషన్ ఉపాధ్యక్షుడు దుంద్ర రమేష్ అధ్యక్షతన లైబ్రరీ హాలులో జరిగిన సంతాప సభలో గద్దర్ మృతికి సంతాపంగా న్యాయవాదులు తొలుత రెండు నిముషాలు మౌనం పాటించారు. బార్ అసోసియేషన్ సీనియర్ సభ్యులు ఎల్. సత్యనారాయణ, జె.శివరాం ప్రసాద్ అభ్యర్ధన మేరకు నిర్వహించిన సభలో న్యాయవాదులు గద్దర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. ఈ సభలో గద్దర్ జీవిత విశేషాలను పలువురు వక్తలు ప్రస్తావించారు. న్యాయవాదులు కె.పుల్లయ్య, వి.పురుషోత్తం రావు, జి.వికె. మనోహర్ రావు, తోట మల్లేశ్వర్ రావు, ఎస్. ఉపేందర్ రావు, మారపాక రమేష్, కిలారు పురుషోత్తం రావు, కె. నాగేశ్వర్ రావు, నల్లమల ప్రతిభ, ఎస్. అనుదీప్, కె.శేషావతరం, తదితరులు ప్రసంగించారు. బార్ అసోసియేషన్ సంయుక్త కార్యదర్శి కాసాని రమేష్, కోశాధికారి సాహు సంతోషలాల్, క్రీడా కార్యదర్శి పిట్టల రామ రావు, గ్రంథాలయ కార్యదర్శి యాసా యుగంధర్ తదితరులు పాల్గొన్నారు. గద్దర్ సంతాప సభలో పాల్గొని, సంతాప సూచకంగా విధులకు గైర్హాజరు అయి న్యాయవాదులు గద్దర్ పట్ల తమ అభిమానాన్ని ప్రదర్శించారని, బార్ అసోసియేషన్ అధ్యక్ష, కార్యదర్శులు రమేష్ కుమార్ మక్కడ్, రావిలాల రామారావు కొనియాడారు.




## గ్రామపంచాయతీ కార్మికుల రాస్తారోకో

**శామ్, ఆగష్టు07(కెరటం ప్రతినిధి)**

గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్రవ్యాప్తంగా సమ్మె 33 రోజులకు చేరుకుంది. ఇట్టి సమ్మెలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కొత్తగూడెం నియోజకవర్గం బస్టాండ్ సెంటర్ నందు చుంచుపల్లి మండలం, లక్ష్మీదేవిపల్లి.. మండలం గ్రామపంచాయతీ కార్మికులు రాష్ట్ర జేఏసీ పిలుపు మేరకు సమ్మెలో భాగంగా సోమవారం బస్టాండ్ సెంటర్ నందు రోడ్డు మీద బైఠాయించి రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. చుంచుపల్లి మండల సిపిఐ పార్టీ కార్యదర్శి వాసిరెడ్డి మురళి మాట్లాడుతూ 33 రోజులుగా కార్మికులు సమ్మె చేస్తున్న ప్రభుత్వం స్పందించకపోవడం చాలా దురదృష్టకరమని, కార్మికులు న్యాయమైన కోరికలు కోరుతున్నారు తప్ప గొంతెమ్మ కోరికలు కోరట్లేదని అన్నారు. ఎన్నో ఏళ్లగా పంచాయతీలలో పనిచేస్తున్న కార్మికులను పర్మినెంట్ చేయమన్నారు. జీవో నెంబర్ 51 సవరించి మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పిఎఫ్ఎస్ సౌకర్యం కల్పించాలని, సమాన పనికి సమాన వేతనం ఇవ్వాలని, గుర్తింపు కార్డులు ఇవ్వాలని, కార్మికుడు చనిపోయిన ఎడల 10 లక్షల రూపాయల బీమా ఇవ్వాలని, గ్రామపంచాయతీలలో జీతాలు ప్రభుత్వం ప్రత్యేక గ్రాంట్ ఇవ్వాలని కోరారు. ప్రభుత్వం ఇప్పటికైనా స్పందించి సమస్యలు పరిష్కరించేలా చొరవ చూపాలని, లేనియెడల సమ్మె మరింత ఉధృతి చేస్తామని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. ఇట్టి కార్యక్రమంలో సిఐటియు వీరన్న జేఏసీ కన్వీనర్ దుంపల అమర్ నాథ్, గౌరవ అధ్యక్షులు కిషోర్ కుమార్, వంశీ, ప్రవీణ్, వెంకన్న, ఐలయ్య, మంజుల, కనకలక్ష్మి, సరోజ, నరేష్, అనిల్, దుర్గాప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

